నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్
శనివారం 31 జనవరి 2026 పేజీలు 03





# నామినేషన్ల స్వీకరణలో గడువు సమయాన్ని ఖచ్చితంగా అమలు చేయాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో సమయపాలన కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి.అన్వేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, నామినేషన్ల స్వీకరణలో సమయపాలన ఖచ్చితంగా పాటించాలని, సాయంత్రం 5 గంటలకు గేటు మూసివేయాలని, గేటు లోపల ఉన్నవారికి టోకెన్లు అందజేసి వరుస క్రమంలో నామినేషన్లు స్వీకరించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ల స్వీకరణలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, నామినేషన్ దరఖాస్తులు నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తులు పూర్తి చేసిన అభ్యర్థులు హెల్ప్ డెస్క్ వద్ద పరిశీలించుకుని సరైన నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్జవెల్లి-గూడెం అటవీ రోడు

### ... ముహూర్తం ఎప్పుడో?

### - కేతిని వరకే మరమ్మత్తులు... గూడెం వరకు గుంతల శాపం

### - భారీ(కంకర టిప్పర్లు)వాహన రవాణాతో నిత్యం ప్రమాదాలే

**చింతలమానేపల్లి, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి గ్రామం నుంచి గూడెం అటవీ ప్రాంతానికి వెళ్లే రహదారి ప్రస్తుతం వాహనదారులకు శాపంగా మారింది. ఒకప్పుడు గ్రామాలకు జీవనాడిగా ఉన్న ఈ రహదారి, నేడు గుంతల మయంగా మారి ప్రమాదాలకు చిరునామాగా నిలుస్తోంది. ఈ రోడ్డుపై ప్రయాణం అంటేనే వాహనదారులు భయపడే పరిస్థితి నెలకొంది.

### కేతిని దాకే కాస్మెటిక్ మరమ్మత్తులు

ఇటీవల సంబంధిత అధికారులు కర్జవెల్లి నుంచి కేతిని వరకు మాత్రమే గుంతలను మురుముతో పూడ్చి మరమ్మత్తులు చేపట్టారు. అయితే అక్కడితో పనులు ఆగిపోవడంతో గూడెం వరకు రోడ్డు పరిస్థితి పూర్తిగా అధ్వానంగా మారింది. ఎక్కడికక్కడ పెద్ద గుంతలు, ఎత్తుపల్లాలు దర్శనమిస్తుండటం తో ఆ మార్గంలో ప్రయాణించడం అంటే ప్రాణాలతో చెలగాటమేనని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### తాత్కాలిక పరిష్కారాలతో సమస్య తీరదంటున్న ప్రజలు

గుంతలపై మురుము చల్లడం తాత్కాలిక ఉపశమనమే తప్ప శాశ్వత



పరిష్కారం కాదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పూర్తిస్థాయి బీటీ (బ్లాక్‌టాప్) రహదారి వేయకుండా ఇలాంటి పాక్షిక మరమ్మత్తులు చేయడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోందని విమర్శిస్తున్నారు.

### నిత్య ప్రయాణికులకు నరకయాతన

ఈ రహదారి మీదుగా కర్జవెల్లి, గూడెం, పరిసర గ్రామాల ప్రజలు వ్యవసాయ పనులు, అటవీ పనులు, విద్యా--ఆరోగ్య అవసరాల కోసం నిత్యం ప్రయాణిస్తుంటారు. కానీ భారీ గుంతల కారణంగా ద్విచక్ర వాహనాలు జారిపడే ప్రమాదం,ఆటోలు, ట్రాక్టర్లు తరచూ చెడిపోవడం, నాలుగు చక్రాల వాహనాలకు భారీ నష్టం వంటివి నిత్యసమస్యలుగా మారాయని వాహనదారులు వాపోతున్నారు.

( మిగితా...2లో )

# ఎన్నికల ఖర్చుల వివరాలను అభ్యర్థులు

### - తప్పనిసరిగా నిర్ణీత గడువులోగా సమర్పించాలి - జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. వీరా రెడ్డి.

**నిర్మల్ ప్రతినిధి జనవరి 30, సూర్య మేజర్ న్యూస్.**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థులకు ఎన్నికల వ్యయాలపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అన్ని రకాల ఫారాలు, రిజిస్టర్లను సక్రమంగా పూరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు షుజావుద్దీన్, డీఈవో భోజన్న, డీసీఓ నర్సయ్య, అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బాలికలను ఎదుగునిద్దాం,

# వారిని చదివిద్దాం

### - కలెక్టర్ కె. హరిత




**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా అభివృద్ది శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోశుక్రవారం ఐడిఓసిలో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం నిర్వహించిన జాతీయ బాలికల దినోత్సవము కార్యక్రమ వేడుకలకు జిల్లా కలెక్టర్ కె. హరిత, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం , డేవిడ్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్, జిల్లా మహిళా సాధికారిత కేంద్రం సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. బాలికలను రక్షించుకుందాం, వారిని చదివిద్దాం, వారిని ఎదుగునిద్దాం. వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం బాలికల విద్య, వారి హక్కుల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాయని, అందులో భాగంగానే 'బేటీ బచావో - బేటీ పడావో' కార్యక్రమము చేపడుతున్నది బాలికల పై పోక్స్ కేసులు నమోదు చేసి శిక్షలు విధించడం జరుగుతుందని చెప్పారు. బాలికలు తమకు లభించిన సౌకర్యాలను ఉపయోగించుకొని తమ భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దుకోవాలని, విద్యతో పాటు తమకు తాము ఎంచుకున్న రంగాలలో ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచంలో అత్యంత ధనిక దేశమైన అమెరికాలో కూడా ఇంతవరకు ఒక మహిళకు అధ్యక్ష పదవి లభించలేదని, కానీ భారత దేశంలో మహిళలు రాష్ట్రపతిగా, ప్రధానమంత్రిగా, గవర్నర్లుగా, రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా రాణించారని, ఇది మన ప్రభుత్వాలు కల్పిస్తున్న హక్కులు అని తెలిపారు. ఈ సందర్భంగా బాలికలకు వ్యాస రచన, పాటల పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులు అందజేశారు. అనంతరం బాలికలు ప్రదర్శించిన సాంప్రదాయ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మహేష్, +జణూ శకుంతల, జుజు మిషన్ భగీరథ సిద్ధిక్ జిల్లా గిరిజన క్రీడల సంక్షేమ శాఖాధికారి మడవి శశీబు , జిల్లా మహిళా సాధికారిత సమన్వయికర్త శారద , సభ్యులు, రాణి మమతా సఖి సిబ్బంది షిరి టైం సభ్యులు బాలికలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కర్జవెల్లి-గూడెం అటవీ రోడ్డు... ముహూర్తం ఎప్పుడో?

**- కేతిని వరకే మరమ్మత్తులు... గూడెం వరకు గుంతల శాపం**
**- భారీ(కంకర టిప్పర్లు)వాహన రవాణాతో నిత్యం ప్రమాదాలే**



మొదటి పేజీ తరువాయి...

### వర్షాకాలంలో రోడ్డా... గోతులా?

వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. గుంతల్లో నీరు నిలిచి రోడ్డు ఉందా? గోతులా? అన్న తేడా కూడా తెలియని దుస్థితి నెలకొంటోంది. మరమ్మతులు చేసిన మురుము కూడా భారీ వాహనాల రాకపోకలతో కొట్టుకుపోయి, వర్షాకాలంలో గుంతల్లో వాహనాలు ఇరుక్కోవడంతో ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పోలీసులు సైతం వాహనదారులకు సహాయక చర్యలు తీసుకుంటున్నారు.

### 24 గంటలు టిప్పర్ల రాకపోకలు... ప్రమాదాల పంట

ఈ రోడ్డుపై అధిక లోడుతో కంకర టిప్పర్లు 24 గంటలు నడవడం మరో పెద్ద సమస్యగా మారింది. సంవత్సరం క్రితం కౌటల మండలంలో డ్రైవర్ల వేగం మితి దాటడంతో టిప్పర్ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, ఐదు నెలల క్రితం కర్జవెల్లిలో నడిరోడ్డుపై ఆవు దూడను టిప్పర్ ఢీకొట్టి చంపేసిన ఘటన చోటుచేసుకుంది. తాజాగా డ్రైవర్ అతివేగం కారణంగా నడిరోడ్డుపై కంకర టిప్పర్ బోల్తా పడటం, ఇంతకుముందు కూడా ఇలాగే రెండు సార్లు టిప్పర్లు బోల్తా పడిన ఘటనలు ప్రజల్లో భయాందోళనలకు దారితీస్తున్నాయి. అధిక బరువు టిప్పర్లు రహదారిని పూర్తిగా దెబ్బతీస్తుండటంతో పాటు, మనుషులు, ద్విచక్ర వాహనాలు, మూగజీవులకు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదాలు జరుగుతున్న ప్రతిసారి ధర్నాలు చేస్తున్న టిప్పర్ల యజమానులపై అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో కనీసం ఈ రహదారిపై టిప్పర్ల రాకపోకలను వెంటనే నియంత్రించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### పూర్తిస్థాయి బీటీ రహదారి అత్యవసరం

పాక్షిక మరమ్మత్తులతో సమస్య తీరదని, కర్జవెల్లి నుంచి గూడెం వరకు పూర్తిస్థాయి బీటీ రహదారి నిర్మాణమే శాశ్వత పరిష్కారం అని వాహనదారులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఏకగ్రీవంగా కోరుతున్నారు. ఇప్పటికైనా స్పందిస్తారా? ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపించాలని, లేకపోతే మరిన్ని ప్రమాదాలు తప్పవని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ రోడ్డుకు ముహూర్తం ఎప్పుడో? అన్న ప్రశ్న నిత్యం ప్రజల నోట వినిపిస్తూనే ఉంది.

## సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన పోలీసులు

**- ఇంటి గొడవలతో మనస్థాపం చెంది చెరువులో దూకిన బాలుడు- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల.**

**నిర్మల్ ప్రతినిధి జనవరి 30, సూర్య మేజర్ న్యూస్.**

ముప్కాల్ గ్రామానికి చెందిన 17 సంవత్సరాల రామ్ చరణ్ అనే బాలుడు ఇంట్లో జరిగిన గొడవల కారణంగా మనస్థాపం చెంది, నిర్మల్ పట్టణంలోని కంచరోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు.





ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానిక జాలర్ల సహాయంతో చెరువులోకి దూకిన బాలుడిని సురక్షితంగా బయటకు తీసి, ప్రాణాలతో కాపాడారు.అనంతరం బాలుడిని టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి, అవసరమైన వైద్య సహాయం అందజేసి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ప్రస్తుతం బాలుడు సురక్షితంగా ఉన్నాడు.ఈ సందర్భంగా, అప్రమత్తంగా విధులు నిర్వహించి బాలుడిని కాపాడిన టౌన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, పలువురు అభినందించారు.

## బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీల వాల్ పోస్టర్లను విడుదల చేసిన ఏసిపి

**బెల్లంపల్లి, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఫిబ్రవరి 12వ తేదీన సింగరేణి క్లాసిక్ బాడీ బిల్డింగ్ పేరుతో నిర్వహించనున్న నాలుగు జిల్లాల స్థాయి ఓపెన్ బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్ పోటీల వాల్ పోస్టర్లను శుక్రవారం రోజున బెల్లంపల్లి ఏసిపి ఏ. రవికుమార్ విడుదల చేశారు. తెలంగాణ బాడీ బిల్డర్స్ ఫిజిక్ స్పోర్ట్స్ అసోసియేషన్ సౌజన్యంతో ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి వరంగల్,ఉమ్మడి ఖమ్మం జిల్లాల క్రీడాకారులకు నిర్వహించే ఈ పోటీలు పట్టణంలోని సింగరేణి కళావేదికలో జరుగుతాయి. ఈ కార్యక్రమంలో స్పై జిమ్ నిర్వాహకులు పి.సదానందం, సభ్యులు పాల్గొన్నారు. ఈ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనదలచిన వారు 9059540130 మొబైల్ ను సంప్రదించాలని జిమ్ నిర్వాహకులు పి.సదానందం తెలిపారు.



## రైతులు ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలి

**నెన్నెల డిసెంబర్ 30 సూర్య మేజర్ న్యూస్**

రైతులు ప్రకృతి వ్యవసాయం పై దృష్టి సారించాలని తద్వారా మేలైన పంటలు పండించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి పుప్పాల సృజన రైతులను కోరారు. శుక్రవారం మండలం లో ని నందులపల్లె, మైలారం, గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహనా కల్పించారు.



నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫార్మింగ్ స్కీం ద్వారా సాంప్రదాయ వ్యవసాయంపై జ్ఞానం పెంచుకోవాలన్నారు. రసాయన రహిత పర్యావరణ వ్యవస్థ ఆధారిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింద న్నారు. ప్రకృతి వ్యవసాయం పద్ధతి లో రైతులు తమ వ్యవసాయ పొలాల్లో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడం ద్వారా నెల సారవంతంగా మారుతుందని పెట్టుబడి ఖర్చులు తగ్గడమే కాకుండా దిగుబడి లో గణనియమైన మార్పును గమనించవచ్చునని సూచించారు. మండలంలోని రైతులందరూ ఏ ఈ ఓ వద్ద గాని సమీప మీసేవ కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. వ్యవసాయ విస్తరణ అధికారి షైనీ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## కరెంట్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. డాక్టర్ అమృత్ కుమార్

**నేరడి గొండ జనవరి 30 సూర్య మేజర్ న్యూస్.**

విద్యుత్ అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని హ్యూమన్ రైట్స్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ జి అమృత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అమృత్ కుమార్ మాట్లాడుతూ గత వారంలోని రెండు ఇల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధమైనట్టు తెలిపారు. మండలంలోని కుప్టి గ్రామంలో ఒక ఇల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధం కాగా, మరొకటి ఇచ్చోడ మండలంలోని ముకుర గ్రామంలో చిన్న నిర్లక్ష్యం వల్ల పెద్ద ప్రమాదంగా మారి ప్రాణ నష్టం ఆస్తి నష్టం కలిగిస్తుందని అన్నారు.



విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ అమృత్ కుమార్ సూచించారు. దెబ్బతిన్న విద్యుత్ వైర్లను వెంటనే మార్చుకోవాలని అధిక లోడు గురిచేసే మల్టీప్లగు వినియోగాన్ని తగ్గించాలని ప్రజలను కోరారు. విద్యుత్ శాఖ వల్ల జరిగే ప్రమాదాలు మనుషుల హక్కుల ఉల్లంఘన గా కూడా పరిగణించవచ్చని డాక్టర్ అమృత కుమార్ తెలిపారు. అలాగే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తమ కుటుంబాల భద్రతను సమాజ భద్రతను కాపాడుకోవాలని ఆయన ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## క్రీడా పోటీలు.ప్రారంభించిన ఎంపీడీఓ ప్రసాద్

**కౌటాల 30 జనవరి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి ముఖ్యమంత్రి క్రీడ పోటీలను శుక్రవారం ఎంపీడీవో కోట



ప్రసాద్ ప్రారంభించారు.గ్రామస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు మండల స్థాయి క్రీడల్లో గెలుపొంది, జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఎంపీడీవో ఆకాంక్షించారు.క్రీడల్లో రానిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, తద్వారా శారీరక, మానసిక పరిపక్వత సాధిస్తారని అన్నారు. ఈ పోటీల్లో ఎం. ఈ. ఓ. హన్మంతు, సర్పంచ్ నక్క శంకర్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగులను అభినందించిన జిఎం

**రెబ్బెన, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్:**

రికార్డు స్థాయిలో బొగ్గును రవాణా( డిస్పాచ్) చేసినందుకు సిహెచ్ పి అధికారులు, ఉద్యోగులను జిఎం ఎం విజయ భాస్కర్ రెడ్డి అభినందించారు. శుక్రవారం ఆయన గోలేటి సిహెచ్ పి ని సందర్శించారు. ఈనెల 28 న ఆరు రేకులు అనగా 24104 టన్నుల బొగ్గును రవాణా చేయడం ఉద్యోగుల కృషికి నిదర్శనం అని కొనియాడారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ ఆర్థిక సంవత్సరం లో ఏరియా కు నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు బయ్య మొగిలి , ఏరియా ఇంజనీర్ జి. కృష్ణమూర్తి , సిహెచ్ పి హెచ్ ఓ డి ఎం కోటయ్య, ఇంజనీర్ పి. శ్రావణ్ కుమార్ ,సి హెచ్ పి ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాగజ్నగర్ మున్సిపల్ 28వ వార్డు బీజేపీ అభ్యర్థిగా ఈర్ల విశ్వేశ్వర్‌రావు పోటీ

**కాగజ్నగర్, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్:**



కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా,కాగజ్నగర్ పుర పాలక సంఘం ఎన్నికల్లో 28వ వార్డు బీజేపీ అభ్యర్థిగా మాజీ కౌన్సిలర్ ఈర్ల విశ్వేశ్వర్‌రావు మున్సిపల్ ఎన్నికల్లో నిలవడం ఆసక్తికరంగా మారింది. మూడు సార్లు కౌన్సిలర్‌గా గెలిచి పనిచేసిన ఆయన అనుభవం ఈ ఎన్నికల్లో కీలకపాత్ర పోషించే అవకాశం ఉంది. ఈర్ల విశ్వేశ్వర్‌రావు (బీజేపీ) కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో మూడు సార్లు కౌన్సిలర్‌గా పనిచేసిన రికార్డు ఉంది.వార్డు అభివృద్ధి రోడ్లు, తాగునీరు, వీధిదీపాలు మరియు పారిశుద్ధ్యం. అభివృద్ధికి కృషి చేశారు. తెలంగాణ ఉద్యమ కాలం నుంచి ప్రజాసేవలో ఉంటూ, స్థానికంగా బలమైన పట్టు కలిగిన నేతగా గుర్తింపు పొందారు.

## శబరిమాత ఆశ్రమానికి మైక్ సెట్ అందించిన ఆడే గజేందర్

**నేరడి గొండ జనవరి 30 సూర్య మేజర్.**

మండలంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బజార్ హత్నూర్ మండలంలోని గిన్నూర్ గ్రామంలోని శబరిమాత ఆశ్రమానికి బోథ్ యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ శబరిమాత ఆశ్రమ అధ్యక్షులు గంగయ్య



యాదవ్ ఆశ్రమానికి మైక్ సెట్ అందించాలని విజ్ఞప్తి చేయగా వెంటనే స్పందించిన ఆడే గజేందర్ ఆశ్రమ భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొల్లెన రాజేందర్, కానీ సర్పంచ్ అనిత రామ్ కిషన్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లెపూలు నారాయణ దిలీప్ ఎస్టీ సెల్ అధ్యక్షులు జాదవ్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలో ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఎన్నికల సందర్భంగా జరుగుతున్న పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో ఏర్పాటు చేసిన 265 పోలింగ్ కేంద్రాలకు గాను 265 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 53 మంది రిజర్వ్ పి. ఓ.లు, 265 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 53 మంది ఎ.పి.ఓ.లు, 795 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 159 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో ఏర్పాటు చేసిన 68 పోలింగ్ కేంద్రాలకు గాను 68 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 14 మంది రిజర్వ్ పి. ఓ.లు, 68 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 14 మంది ఎ.పి.ఓ.లు, 204 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 41 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు.చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో ఏర్పాటు చేసిన 36 పోలింగ్ కేంద్రాలకు గాను 36 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 7 మంది రిజర్వ్ పి. ఓ.లు, 36 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 7 మంది ఎ.పి.ఓ.లు, 108 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20



శాతం అదనంతో 22 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులలో ఏర్పాటు చేసిన 45 పోలింగ్ కేంద్రాలకు గాను 45 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 9 మంది రిజర్వ్ పి. ఓ.లు, 45 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 9 మంది ఎ.పి.ఓ.లు, 135 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 27 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ జరిగిందని తెలిపారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో ఏర్పాటు చేసిన 15 పోలింగ్ కేంద్రాలకు గాను 30 మంది పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 6 మంది రిజర్వ్ పి. ఓ.లు, 30 మంది ఎ.పి.ఓ.లతో పాటు 20 శాతం అదనంతో 6 మంది ఎ.పి.ఓ.లు, 90 మంది ఓ.పి.ఓ. లతో పాటు 20 శాతం అదనంతో 18 మంది ఓ.పి.ఓ.లను రాండమైజేషన్ చేయడం జరిగిందని తెలిపారు. సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అధికారులకు అవసరమైన శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు చేయూత-చింతలమానేపల్లిలో వాలీబాల్ క్రీడాకారులకు కిట్ పంపిణీ

**చింతలమానేపల్లి, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్**

మండలం తాజా మాజీ సర్పంచ్ మేకల ప్రసాద్ ఆధ్వర్యంలో, 8వ వార్డు మెంబర్‌గా ఎన్నికైన జాడి జయసుధ--దివాకర్ లు వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ, క్రీడలు యువతను శారీరకంగా, మానసికంగా దృఢంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. క్రీడలకు అవసరమైన వనరులు అందించేందుకు తమ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుంజారి సాయి, మేకల సతీష్, పుంజారి సతీష్, చప్లే అంజన్న, టోమ్బిరే మనోహర్, సంజీవ్, కొండపల్లి సుధాకర్, లోకొండి నవీన్, దుర్గం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## దిగుబడి రాక రైతు ఆత్మహత్య.

**తలమడుగు జనవరి 30 సూర్య మేజర్ న్యూస్:**

చేనులో వేసుకున్న పంట ఒక పక్కన వర్షానికి మరో పక్కన అప్పుల బాధలు తట్టులేక రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. కుటుంబీకుల వివరాల మేరకు తలమడుగు మండలంలోని రుయ్యడి గ్రామానికి చెందిన బొంకటి సురేష్ 43 వ రైతు పండించిన పంట నేల రాలిపోయి దిగుబడి అసలే రాకపోవడంతో మనస్థాపానికి గురై ఉరివేసుకొని రైతు ఆత్మహత్య చేసుకున్నాడు మృతునికి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నట్లు ఎస్ఐ రాధిక తెలిపారు.

## డ్రైనేజీ సమస్యపై క్షేత్ర స్థాయి పరిశీలన

**పెంబి, జనవరి 30,సూర్య మేజర్ న్యూస్:**

పెంబి గ్రామ పంచాయతీలోని 2వ వార్డులో గల డ్రైనేజీ సమస్యను గ్రామ పంచాయతీ పాలక వర్గం శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దశబ్దాల కాలంగా డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో పెద్ద సమస్య గా మారింది. కాలనీ వాసులు పంచాయతీ పాలక వర్గం దృష్టికి తీసుకెళ్లడంతో పాలక వర్గం సభ్యులు శుక్రవారం 2వ వార్డులో పర్యటించి డ్రైనేజీ సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, చేతి పంపు ల పరిష్కారానికి చర్యలు చేపడతామని అన్నారు. ఇందులో గ్రామ సర్పంచ్ మల్లెపెల్లి సత్య నారాయణ స్వామి, ఉపసర్పంచ్ గోదూరి రజిత భూమేష్, వార్డు సభ్యులు సుతారి మహేందర్,గుగ్గిళ్ల రాజేందర్, చాకలి పరమేశ్, పంచాయతీ కార్యదర్శి నరేష్ చారి, కాలనీ వాసులు గుంటుక నర్సయ్య, నారపాక రాజన్న,రాజు,సాయిరాం, నల్ల సురేష్, అందె రాజన్న తదితరులు ఉన్నారు.

## జైపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో గాంధిరి మైసమ్మ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**జైపూర్,జనవరి 30,సూర్య మేజర్ న్యూస్:**

జైపూర్ మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీలో ఆదివాసీ నాయకపోడ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ భాస్కర్ చేతుల మీదుగా గాంధిరి మైసమ్మ వాల్ పోస్టర్‌ను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జనవరి 30,31 మరియు ఫిబ్రవరి 1 తేదీల్లో జరగబోయే గాంధిరి మైసమ్మ జాతరను భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గాంధిరి మైసమ్మ దేవత ఆదివాసీ సంస్కృతిలో, సంప్రదాయాల్లో విశిష్ట స్థానాన్ని కలిగి ఉందని, ప్రతి ఏడాది నిర్వహించే జాతర ఆదివాసీ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు, గాంధిరి మైసమ్మ జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయక పోడు నాయకులు పాల్గొన్నారు

## వెంకటేష్ జ్ఞాపకార్థం విద్యార్థులకు అన్నదానం

**జన్నారం, జనవరి 30, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కామన్ పల్లి కి చెందిన కునారపు వెంకటేష్ జ్ఞాపకార్థం తన 10వ తరగతి స్నేహితులు శుక్రవారం కామన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బతుకు దెరువు కోసం కునారపు వెంకటేష్ ఇరాక్ వెళ్లగా అక్కడ 2024 జనవరి 30 న బ్రెయిన్ స్ట్రోక్



తో వెంకటేష్ మృతి చెందిన విషయం విదితమే. తనను స్మరించుకుంటూ తోటి స్నేహితులు విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం హర్షించదగ్గ విషయమని పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు షఫీక్, గోవింద నాయక్, తోపాటు స్నేహితులు గణేష్, కృష్ణ, అనిల్ కుమార్, సతీష్ కుమార్, మనోహర్, గణేష్, నాని, సిద్దు తదితరులు ఉన్నారు.

## సర్పంచులను సన్మానించిన అధికారులు

**తలమడుగు జనవరి 30 సూర్య మేజర్ న్యూస్:**

మండల సర్పంచ్లందరూ కూడా అధికారులకు సహకరిస్తూ మీ గ్రామాలను అభివృద్ధి పరంగా ముందుకు సాగే విధంగా కృషి చేసుకోవాలని మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని మండల ఎంపీడీవో శంకర్ తహసిల్దార్ రాజ్ మోహన్ అన్నారు. ఇటీవల సర్పంచులుగా ఎన్నికైన 28 గ్రామపంచాయతీ సర్పంచులను ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు సర్పంచ్లకు ఆత్మీయ సన్మాన సభను శుక్రవారం సుంకిడి రైతు వేదికలో నిర్వహించారు అనంతరం సర్పంచులను అధికారులు ఘనంగా శాలువాలతో సత్కరించి మెమెంటోలను అందజేశారు. మండల సర్పంచ్ సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి రాజన్న లు మాట్లాడుతూ మమ్మల్ని గుర్తించి సన్మానించి అభినందనలు తెలియజేసిన అధికారులకు సర్పంచుల తరపునుంచి ధన్యవాదాలు తెలియజేస్తూ అధికారులకు మేము సహకరిస్తూ ఉంటామని మా అందరికీ అధికారులు కూడా సహకరించాలని గ్రామాలను కలిసికట్టుగా అభివృద్ధి పంచుకుందామని



అన్నారు. మేము గ్రామంలో తీర్మానం చేసిన ప్రతీది కూడా జిల్లా అధికారుల వరకు చేరవేసి మా గ్రామాల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, తహసిల్దార్ రాజ్ మోహన్, ఎంపీఓ డాక్టర్ హరీష్, ఎస్సై రాధిక, విద్యుత్ అధికారి, వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు టి ఏ లు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఐక్యత... కొత్త కార్యవర్గం ఏకగ్రీవం

**సిరికొండ జనవరి 30 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని సర్పంచులు ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం స్థానికంగా విశేషంగా మారింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశానికి 18 మంది సర్పంచులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, నిధుల



వినియోగం, సమస్యల పరిష్కారంలో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సర్పంచులు నిర్ణయించారు. కార్యవర్గంలో అధ్యక్షుడిగా బొడ్డు దత్తాత్రి, ఉపాధ్యక్షుడిగా సిడం బాలదేవి చంద్రకాంత్ ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షుడిగా పవర్ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా జాదవ్ దినేష్, క్యాషియర్‌గా పెందుర్ జంగుబాయి గుణవంత్ రావు బాధ్యతలు చేపట్టనున్నారు. మొత్తం ఏడుగురు సర్పంచులు సలహాదారులుగా ఎంపికయ్యారు. వీరిలో పెందుర్ లక్ష్మణ్, పట్టెపు లక్ష్మణ్, గాయికాంబ్లే లక్ష్మికాంత్, కుమరం దీపక్, సిడం కృష్ణ, చిక్రం రాము, రాథోడ్ సరోజా ఉన్నారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను సర్పంచులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు తోకల రాజు, బాదు పటేల్, కుమరం యాదవ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పని ప్రదేశాలలో మహిళలను లైంగిక వేధింపులకు గురి చేసే వారిపై చట్టపరమైన చర్యలు

**- జిల్లా కలెక్టర్ కె హరిత**

**ఆసిఫాబాద్ ,జనవరి 30,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ కార్యాలయాలలో, పని ప్రదేశాలలో మహిళలను లైంగికంగా వేధించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మహిళ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత సేవా కేంద్రం ఆధ్వర్యంలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం పాస్ - 2013 పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పరిశ్రమలలో, వాణిజ్య, వ్యాపార సముదాయాలలో, షాపింగ్ మాల్స్, జిన్నింగ్ మిల్లులు, ఇతర పని ప్రదేశాలలో పనిచేసే మహిళలు లైంగిక వేధింపులకు గురైతే బాధిత మహిళలు నిర్భయంగా 15100 హెల్ప్ లైన్ నెంబర్ లో సంప్రదించవచ్చని, పాస్ చట్టం 2013 ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. ప్రతి కార్యాలయంలో, పని ప్రదేశాలలో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని, మహిళలపై లైంగిక వేధింపుల నిరోధానికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఆడపిల్లలను రక్షించుకుందామని, వారిని ఎదగనిద్దామని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాది అంజలి దేవి పాస్ చట్టం 2013 లోని సెక్షన్ల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మహిళా సాధికారత సిబ్బంది పాల్గొన్నారు.